ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -267 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 11 జనవరి 2026

# గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే



### జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు
### నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది
### సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది
### మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని,మిగతా 2లో...

# సంక్రాంతి రద్దీ

### వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ
### హైదరాబాద- విజయవాడ మధ్య వాహనాలు బారులు
### ప్రత్యామ్నాయా రూట్లలో వెళ్లాలని పోలీసుల సూచన



హైదరాబాద్,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. మిగతా 2లో...

# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

### పూర్తిగా ఆగిపోయిన మంటలు
### స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి
### ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు



కోనసీమ,జనవరి 10: డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి,మిగతా 2లో...

# గిరిజన ప్రాంతాలకు వైద్యులు వెళ్ళాలి

### వైద్యులు బిజీగా ఉన్నా...పేదలను విస్మరించరాదు
### ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి
### రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్





కాకినాడ,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ అందించాలని వైద్య విద్యార్థులనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగరాయ మెడికల్ మిగతా 2లో...




# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

### అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం

వాషింగ్టన్,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో మిగతా 2లో...



# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

### సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ

అహ్మదాబాద్,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధానిమిగతా 2లో...



# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

### ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
### హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి
### ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

న్యూఢిల్లీ,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయనతెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో...

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు..

### ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు: సజ్జల రామకృష్ణారెడ్డి
### రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న సజ్జల
### లక్ష కోట్ల బడ్జెట్ సాధ్యం కాదని 2019లోనే జగన్ చెప్పారని వెల్లడి
### అమరావతి టెండర్లను కొన్ని కంపెనీలకే ఇచ్చారని ఆరోపణ



అమరావతి,**జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షనే ఆయన మాట్లాడారని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. అదే సమయంలో జగన్ అమరావతి మిగతా 2లో...

# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ

నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)



సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్చరణ కార్యక్రమంలో పాల్గోనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గోనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

-----

# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్లు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు..

(మొదటి పేజీ తరువాయి)

ంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు.

అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇస్తున్న రిటర్న్ ప్లాట్లకు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు.

50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు.సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉండగా, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథ చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు.అమరావతి పేరుతో తమవాళ్లకు లాభాలు చేకూరుస్తూ దోచిపెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల బాధలు పట్టించుకోకుండా ఇతర అంశాలపై మాత్రమే ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అడిగితే సమాధానాలు లేవని, కానీ అమరావతిపై రైతుల పక్షన మాట్లాడితే ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అమరావతిని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్‌గా మార్చారని వ్యాఖ్యానించారు.

జగన్ అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారని... చంద్రబాబు మాత్రం పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని సజ్జల ఎద్దేవా చేశారు. డీసెంట్రలైజేషన్ అన్నప్పటికీ జగన్ అమరావతిని పూర్తిగా వదిలిపెట్టలేదని... ఆయన మాటలను కూటమి నేతలు కావాలనే వక్రీకరిస్తున్నారని అన్నారు.

అమరావతి టెండర్లలో కూడా కొన్ని కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంస్థలకే మళ్లీ టెండర్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు అమరావతిలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ... హడావుడిగా అమరావతికి వచ్చారని అన్నారు. చేసిన తప్పులు బయటపడతాయనే భయంతోనే ఇలా చేశారని వ్యాఖ్యానించారు.ఎవరూ లేని ప్రాంతంలో రాజధాని కడుతున్నారని... వైజాగ్ అయితే వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకే అక్కడికి వెళ్లాలని జగన్ చెప్పారని సజ్జల అన్నారు. వైజాగ్‌ను గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన జగన్ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని, కూటమి ప్రభుత్వం కూడా వైజాగ్‌లో పనులు చేస్తూనే ఉందని చెప్పారు.

# గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే

(మొదటి పేజీ తరువాయి)

నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి

ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన డానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# గిరిజన ప్రాంతాలకు వైద్యులు వెళ్ళాలి

(మొదటి పేజీ తరువాయి)

కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకంటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు.ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం



పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

# సంక్రాంతి రద్దీ



(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా

వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్÷-లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే. హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లేందుకు ఓఆర్ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని.. వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

ప్రజా రిపబ్లిక్ — ప్రతి అక్షరం ప్రజల కోసం — RNI No./2023/87888
ఆదివారం 11 జనవరి 2026

# గుత్తి పట్టణానికి నూతనంగా హ్యూమన్ రైట్స్ ఎస్సీ సెల్ అధ్యక్షనిగా భరత్ నియామకం.




INTERNATIONAL HUMAN RIGHTS PROTECTION COMMISSION
An ISO 9001:2015 Certified
Ministry of Niti Aayog (Govt. of India) Unique ID : AP/2021/0302268
Reg. by Central Act 1882 Govt. of India | Govt Reg No. 140/2021
Accredited with United Nations Global Marketplace (UNGM) Reg ID -914165
Accredited with UNESCO Reg ID - 469806

Ref. No. IHRPC/140/2021/102603 Date: 08-01-2026

APPOINTMENT LETTER

TO,
N. BHARATH
1-145, SC COLONY, KOTHAPETA, GOOTY, ANANTAPUR, ANDHRA PRADESH, 515401

To inform you with great pleasure that by seeing yourspirit towards society, integrity and honesty towards the nation, strengthen the International Human Rights Protection Commission (IHRPC) prevent the human rights abuses of human.rights'becoming the voice of common people for the administration by the concern.of National. Executive Committee, you are being appointed at the post of........TOWN PRESIDENT, SC CELL, GOOTY, AP........ till the next order. At the same time you are expected to help the common people.in the public interest and justice against the persecution and fear.If you-got found. in any anti-national, anti organisation or any other unconstitutional activity, your membership in the organisation will be terminated immediately.

Note: The full name. of the organization (Phone/written) would be used by all the officials of International Human Rights Protection Commission, Half or in-complete name would not be taken so that no one can confuse.

Number And Date Above.
National President Transcript Sent To The Following For Necessary Action.

1. The Governor of Andhra Pradesh
2. The Chief Secretary of Andhra Pradesh
3. The Director General of Police Andhra Pradesh
4. The District Magistrate Anantapur
5. The Superintendent of Police Anantapur
6. The National Chief General Secretary of IHRPC
7. The Chairman Core Committee of IHRPC

Dr. H MD Mujahid
Founder/National President

+9194925 54445 | ihrpchumanrights@gmail.com | www.ihrpchumanrights.com
INTERNATIONAL HUMAN RIGHTS PROTECTION COMMISSION
Central Office : #6-3-180, Flat No 5001 , 5th floor, Lotus Grand Apartment, Ramnagar, Anantapur, Andhra Pradesh, India,515001

**గుత్తి జనవరి 10 ( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణానికి నూతనంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నాగదని భరత్ ని జాతీయ అధ్యక్షులు హెచ్ఎండి ముజాహిద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, హక్కుల ఉల్లంఘనలపై తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటానని భరత్ పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో హ్యూమన్ రైట్స్ ఎస్సీ సెల్ ను మరింత బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ నియామకంపై స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# త్వరలో ఆర్డీపి-2 రహదారి విస్తరణ పనులు ప్రారంభం

### కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు విస్తరణ

### -- నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 10)**
కర్నూలు నగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి వడ్డేగిరి, ఉస్మానియా కళాశాల మీదుగా బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టనున్న ఆర్డీపి--2 రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. ఈ నెల 13వ తేదీన రహదారి విస్తరణ వల్ల ప్రభావితమయ్యే ఆస్తిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. బాధితులు ఎక్కడ ఉన్నా సమావేశానికి హాజరై తమ సమస్యలు, సందేహాలు తెలియజేయాలని కమిషనర్ కోరారు. ఇప్పటికే ఏడుగురు ఆస్తిదారులకు టిడిఆర్ బాండ్లు అందజేశామని, మరో దాదాపు 30 మందికి టిడిఆర్‌లు మంజూరు చేసే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక వెంటనే రహదారి విస్తరణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. భవనాల నష్టపరిహారానికి సంబంధించిన ఆస్తి విలువ వివరాలు ఆర్ -బి శాఖ అధికారుల నుంచి అందాయని, పరిహారం త్వరలో అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధికి ఈ రహదారి విస్తరణ ఎంతో కీలకమని పేర్కొన్న కమిషనర్, బాధితులు స్వచ్ఛందంగా సహకరిస్తే అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయవచ్చని అన్నారు.

# ఉపాధి కూలీల హక్కులను కాలరాస్తున్న కొత్త చట్టం

### -బీజేపీ కుట్రలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరిస్తాం

### - మాజీ ఐఏఎస్ అధికారి కొప్పుల రాజు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 10)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేద కూలీలకు కల్పించిన హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని మాజీ ఐఏఎస్ అధికారి, ఏఐసీసీ జార్ఖండ్ ఇన్‌చార్జి కొప్పుల రాజు విమర్శించారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకం దేశానికే ఆదర్శంగా అమలైందన్నారు. ఈ పథకం ద్వారా కూలీలకు 100 రోజుల పని హక్కు, సమయానికి వేతనాలు, సామాజిక ఆడిట్ వంటి విప్లవాత్మక మార్పులు జరిగాయని తెలిపారు. కొత్త చట్టం ద్వారా ఈ హక్కులను తొలగించి కూలీలను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు చేపడుతుందని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం రద్దు పేదలపై దాడి అని పేర్కొంటూ, జిల్లా వ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తామనితెలిపారు.

# క్రీడలతో ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసం

### మున్సిపల్ ఉద్యోగులకు క్రీడా పోటీలు ప్రారంభించిన కమిషనర్ పి. విశ్వనాథ్









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 10)**
క్రీడల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల్లో మానసిక ఒత్తిడి తగ్గి, ఉత్సాహం మరియు సానుకూల దృక్పథం పెరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. శనివారం మున్సిపల్ ఉద్యోగుల కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విధుల ఒత్తిడికి దూరంగా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రీడలు ఉద్యోగుల్లో సమన్వయం, పరస్పర సహకారం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.
ఎగ్జిబిషన్ గ్రౌండ్, కౌన్సిల్ హాల్, ఇండోర్ స్టేడియం, ఔట్‌డోర్ స్టేడియంలలో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పురుష ఉద్యోగుల కోసం క్రికెట్, షటిల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్ వంటి క్రీడలు, మహిళా ఉద్యోగుల కోసం త్రోబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, రంగోలి, షటిల్ క్రీడలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు ఈ క్రీడా పోటీలు నిర్వహించి, సంక్రాంతి పండుగ రోజున మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.
జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ భావన ఉద్యోగుల పనితీరును మెరుగుపరుస్తాయని పేర్కొంటూ, మున్సిపల్ ఉద్యోగులందరూ ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్. చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఆర్ఓ జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు

### 15 జెసిబిలతో రెండో విడత స్వచ్ఛత పనులు -మూడు డివిజన్లలో 100% శుభ్రత లక్ష్యం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 10)**కర్నూలు నగరంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపును మరింత వేగవంతం చేయడమే లక్ష్యంగా ఆదివారం రెండో విడతగా విస్తృత స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య తనిఖీదారులతో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 4వ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ప్రత్యేక స్వచ్ఛత డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7, 12, 14వ శానిటేషన్ డివిజన్ల పరిధిలోని మొత్తం 127 ఖాళీ స్థలాల్లో 15 జెసిబిల సహాయంతో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. మూడు శానిటేషన్ డివిజన్ల పరిధిలోని ఖాళీ స్థలాలన్నింటిని 100 శాతం శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, అనంతరం మిగిలిన డివిజన్లలో కూడా ఇదే తరహా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. నగర పరిశుభ్రతకు ఈ కార్యక్రమాలు కీలకంగా మారనున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ సూపర్వైజర్ ఎం. శ్రీనివాసరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బూడిదపాడు గ్రామంలో తక్షణమే సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మించాలి

### 25 ఏళ్లుగా మౌలిక వసతుల లేమితో ప్రజలు అనారోగ్యం

### -- బిజెపి యువ మోర్చా కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ వంగూరు రాజు యాదవ్ డిమాండ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 10)**
కర్నూలు జిల్లా గూడూరు మండలం బూడిదపాడు గ్రామంలో ప్లాట్లలో గత 25 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న ప్రజలకు ఇప్పటివరకు సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ వంటి మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బిజెపి యువ మోర్చా కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ వంగూరు రాజు యాదవ్ అన్నారు. వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురావడంతో, బుధవారం వంగూరు రాజు యాదవ్ ఆ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ వీధిలో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజల సమస్యలను విన్న అనంతరం వంగూరు రాజు యాదవ్ మాట్లాడుతూ, గత పాలకులు బూడిదపాడు గ్రామాన్ని కేవలం ఓట్ల కోసమే ఉపయోగించుకుని, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తీవ్రంగా విమర్శించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఇళ్ల మధ్య నిల్వ ఉన్న మురుగు నీటిలో కూర్చుని గత పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే బూడిదపాడు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య కార్యకర్తలు మున్నా, రసూల్, బషీర్ సూరి తదితరులు పాల్గొనగా, బూడిదపాడు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# టెట్ ఫలితాలలో నంద్యాల 'ప్రతిభ' అకాడమీ ప్రభంజనం

### నేటి నుంచి 'ఎస్ అండ్ ఎస్' రచయిత దుర్గా ప్రసాద్‌తో డీఎస్సీ క్లాసులు



**నంద్యాల టౌన్ జనవరి 10, ( రిపబ్లిక్ న్యూస్)**

టెట్ ఫలితాల్లో నంద్యాల ప్రతిభ అకాడమి అభ్యర్థులు స్టేట్ లెవల్ మార్కులతో సత్తా చాటారు. టెట్–1లో సి.వర్మ (122), బి.ప్రసాద్ (120), హుస్సేన్ బీ (118) ఉత్తమ స్కోర్లు సాధించగా.. టెట్–2లో అనూష (115), సుహాసిని (110) ప్రతిభ కనబరిచారు. అకాడమి డైరెక్టర్ శనివారం ఒక ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. డీఎస్సీ అభ్యర్థుల కోసం ఆదివారం (జనవరి 11) ఉదయం 9 గంటల నుండి నూతన బ్యాచ్‌లు ప్రారంభమవుతాయని డైరెక్టర్ ఉషారాణి తెలిపారు. ముఖ్యంగా ప్రముఖ 'ఎస్ అండ్ ఎస్ ' పుస్తక రచయిత, స్టేట్ లెజెండ్ పిఐఈ ఫ్యాకల్టీ దుర్గా ప్రసాద్ చే క్లాసులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
విద్యార్థులు తమ బోధనా నాణ్యతను పరిశీలించేందుకు 3 రోజుల పాటు ఉచితంగా క్లాసులు వినవచ్చన్నారు.
ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 వరకు క్లాసులు జరుగునని తెలిపారు.
రాష్ట్రస్థాయి అగ్రగామి సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉన్న ఫ్యాకల్టీతో శిక్షణ ఇస్తున్నామని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అకాడమి డైరెక్టర్ ఉషారాణి కోరారు..

# ఖమ్మం లో మహాసభలు జయప్రదం చేయండి




**గుత్తి జనవరి 10( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో ఖమ్మం లో జరగబోయే మహాసభ జయప్రదం నిన్నటి రోజు అనంతపురంలో బయలుదేరి మూడు రోజుల పాటు అన్ని మండలాలు తిరిగి చలో ఖమ్మం మహాసభ జయప్రదం చేయండి అని తెలియజేశారు జిల్లా నాయకులు మాట్లాడుతూ ఈరోజు తాడిపత్రి పెద్దవడుగూరు గుత్తి పట్టణంలో సాయంత్రం 4 గంటల సమయంలో గాంధీ చౌక్ నందు ఈనెల 18వ తారీకు ఖమ్మంలో భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపి ఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బహిరంగ మహాసభ కు ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరుచు కార్మికులకు పేద మధ్యతరగతి ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా లీగల్ సెల్ అథరిటీ సెక్రటరీ, జడ్జి రాజశేఖర్





**అనంతపురం ప్రతినిధి, జనవరి 10,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్, జిల్లా లీగల్ సెల్ అథరిటీ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినం పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా మై భారత్ కార్యాలయం నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కోర్ట్ జడ్జ్, లీగల్ సెల్ అథరిటీ సెక్రటరి రాజశేఖర్, బిజెపి జనరల్ సెక్రెటరీ అశోక్ రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జ్ గోవర్ధన్ శ్రీనివాసులు, అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, స్కై కంపెనీ జోనల్ మేనేజర్ మోహన్, సాయి శ్రీ విద్య పాల్గొని స్వామీ వివేకానంద గారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**వికసిత భారత దేశం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంత ఎదిగిన భరతమాత ఔన్నత్యాన్ని మరవకూడదని తెలిపారు. స్వామి వివేకానంద భారత దేశం యొక్క ఔన్నత్యాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు. అందులో భాగంగా వివేకానంద జయంతి పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు జాతీయ యువజనోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది కనుక యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదిగి, ప్రధానమంత్రి కలలు గన్న వికసిత భారత దేశం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మై భారత్ వాలంటీర్లు మహేంద్ర, ప్రవీణ్ నాయక్, దేవేంద్ర నాయక్, కార్యాలయ సిబ్బంది, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో కార్మికులకు దుప్పట్లు పంపిణీ




**గుత్తి,జనవరి 10. (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి పట్టణం గుత్తి ఫోర్ట్ రైల్వే స్టేషన్ లో దుప్పట్లు పంపిణి చేసిన రైల్వే అధికారి ఐ.ఓ.డబ్ల్యూ నాగేశ్వర్ నాయక్,గుత్తి మున్సిపల్ మేనేజర్,రాంబాబు గుత్తి కోట సంరక్షణ సమి తి సలహాదారులు బిల్లేకల్లు రంగనా థ్ రావు పంపిన దుప్పట్లను ఈ ఉద యం గుత్తి ఫోర్ట్ రైల్వే స్టేషన్ లో రై ల్వే ఐ ఓ డబ్ల్యూ నాయక్,మున్సిపల్ మేనేజర్ రాంబాబు ఆటో కార్మికుల కు పంపిణి చేసారు.ఈ సందర్బం గా గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు 2026 నూతన క్యాలెండర్ ను నాయక్ చేతుల మీదుగా ప్రయాణికులకు ఆటో యూనియన్ వారికి అందజే శారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సంరక్షణ సమితి చే స్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని తెలియ జేశారు.ఈ కార్య క్రమం లో సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ లీగల్ అడ్వైజర్ గంగాధర్ కుమార్ గౌరవ సలహాదా రులు స్టోర్ నాగరాజు కొలిమి నిజాం కళ్యాణ్ ఖన్నా దస్తగిరి సోషల్ మీడి యా కన్వీనర్ శివ రైల్వే అధికారులు ఆటో యూనియన్ నాయకులు నా గార్జున సామాజిక కార్యకర్త ఆటో నజీర్ ఆటో కార్మికులు సమితి సభ్యుల బృం దం పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలలో జనసేన మండల అధ్యక్షుడు కే.చిరంజీవి





**చిప్పగిరి, జనవరి, 10,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల జనసేన అధ్యక్షుడు కే చిరంజీవి ఆదివారం పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్ కూతురు రుద్వి శ్రీ మొదటి పుట్టినరోజు ఆత్మీయ ఆహ్వానం మేరకు వెళ్ళామని, రుద్వి శ్రీ ని ఆశీర్వదించామని తెలిపారు, ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరానని తెలిపారు, ఈ కార్యక్రమంలో హాల హర్వి జనసేన పార్టీ అధ్యక్షుడు చంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సరోజమ్మ, రామాంజి, ఉచ్చిరప్ప, సోమశేఖర్, హనుమేష్, లక్ష్మ కాంత్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అని చిప్పగిరి మండల జనసేన అధ్యక్షుడు కే చిరంజీవి తెలిపారు.

# జీఎస్టీ విధానాలపై అందరికీ అవగాహన అవసరం

## పాల్గొన్న ఎంపీ అంబికా, గుంటూరు సిజిఎస్టీ ఆడిట్ కమిషనరేట్ సెంట్రల్ జిఎస్టీ కమిషనర్ ఆనంద్ కుమార్ పులపాక, తదితరులు



**అనంతపురం జేఎన్టీయూ, జనవరి 10,( రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలోని జేఎన్టీయూ రోడ్ లోని జేఎన్టీయూ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎస్ఐఆర్సీ వారి ఐసిఏఐ కార్యాలయంలో శనివారం జిఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మనారాయణ, గుంటూరు సిజిఎస్టీ ఆడిట్ కమిషనరేట్ సెంట్రల్ జిఎస్టీ కమిషనర్ ఆనంద్ కుమార్ పులపాక, తదితరులు పాల్గొన్నారు.

**సామాన్య పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు**

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అమలవుతున్న జీఎస్టీ విధానాన్ని, అందులో ఫలితాలను సామాన్యులకు కూడా వివరించే ప్రయత్నంలో భాగంగా ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో వివిధ రాష్ట్రాల్లో, వివిధ రూపాల్లో పన్నులు వసూలు చేయడం వల్ల అనేక రకాలుగా సామాన్య ప్రజలు, ట్రేడర్స్ ఇబ్బంది పడే పరిస్థితి నుంచి ఈరోజు ఒకే విధానాన్ని దేశవ్యాప్తంగా అమలుపరిచే ప్రయత్నంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిఎస్టీ 2.0 సంస్కరణలను అమలు చేస్తున్నారని, ఇందులో ఈ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భాగస్వామ్యం అవడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో కూడా జీఎస్టీ యొక్క లబ్ధిని అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ట్యాక్స్ విధానాన్ని రూపొందించడం వల్ల చాలా వరకు సామాన్యులకు లబ్ధి కలిగిందన్నారు. కొత్త జీఎస్టీ విధానం ద్వారా దాదాపు 12 శాతం, 24 శాతం ఉన్న విధానాన్ని తీసివేసి 5 శాతం, 18 శాతాన్ని మాత్రమే తీసుకువచ్చి సామాన్య పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణలు పన్ను వ్యవస్థను మరింత సరళీకృతం చేసే దిశగా పెద్ద అడుగు అన్నారు. జీఎస్టీ ఇప్పుడు కేవలం ఒక పన్ను సంస్కరణ మాత్రమే కాదని, ఆర్థిక ఏకీకరణకు, ఫార్ములైజేషన్ కు, వృద్ధికి బలమైన పునాది అన్నారు. జీఎస్టీ సంస్కరణలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు.

**వాటాదారుల మధ్య నమ్మకం, పారదర్శకతను పెంచడం**

ఈ సందర్భంగా జిఎస్టీ 2.0 సంస్కరణలపై సెంట్రల్ జిఎస్టీ కమిషనర్ సమగ్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సరళీకరణ, పారదర్శకత, సమ్మతి సౌలభ్యంపై దృష్టి సారించి నాలుగు స్లాబ్‌ల నుండి రెండు స్లాబ్‌లకు పన్ను రేట్లను హేతుబద్ధీకరించడాన్ని వివరించారు. స్వచ్ఛంద సమ్మతిని ప్రోత్సహించే లక్ష్యంతో జిఎస్టీ 2.0 కింద సాంకేతికత, డేటా విశ్లేషణలు మరియు వ్యవస్థ ఆధారిత ప్రక్రియల వినియోగం పెరిగిందని కూడా ఆయన వివరించారు. జిఎస్టీ పాలనలో ఆడిట్‌ల ప్రాముఖ్యతను మరింత విశదీకరించారు, ఖచ్చితమైన నివేదికను నిర్ధారించడంలో, వ్యత్యాసాలను ముందస్తుగా గుర్తించడంలో, స్వీయ-సమ్మతి సంస్కృతిని పెంపొందించడంలో వాటి పాత్రను నొక్కి చెప్పారు. ప్రభావవంతమైన ఆడిట్‌లు పన్ను చెల్లింపుదారులు అనుకోకుండా జరిగే లోపాలను సరిదిద్దడానికి, అంతర్గత నియంత్రణలను బలోపేతం చేయడానికి, సరైన డాక్యుమెంటేషన్‌ను నిర్వహించడానికి సహాయపడతాయని, తద్వారా సున్నితమైన ఆడిట్ చర్యలను సులభతరం చేయడానికి, భవిష్యత్ వ్యాజ్యాలను తగ్గించడానికి సహాయపడతాయన్నారు. డిజిటల్, సమ్మతి-ఆధారిత జిఎస్టీ 2.0 పర్యావరణ వ్యవస్థ ద్వారా పన్ను చెల్లింపుదారులకు మార్గనిర్దేశం చేయడంలో, శాఖ , వాటాదారుల మధ్య నమ్మకం, పారదర్శకతను పెంచడంలో ఆడిటర్లు కీలక ఫెసిలిటేటర్లుగా అభివృద్ధి చెందుతున్న పాత్రను కూడా తెలిపారు. పన్ను పరిపాలన, వాటాదారుల మధ్య మెరుగైన అవగాహన, పారదర్శకత, సహకారాన్ని నిర్ధారించడానికి భవిష్యత్తులో ఇటువంటి ఔట్రీచ్ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం.ఎ.ఫణి కుమార్, చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ రఖీబ్, వైస్ చైర్మన్ అరవింద్ రామ.డి, కార్యదర్శి రష్మి ఐనాపూర్, కోశాధికారి రాకేష్ గుప్తా ఆర్, సిఏ చైర్మన్ వినోద్ కుమార్ జి.సిఏ, ఎం.సి.మెంబర్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా యొక్క అనంతపురం బ్రాంచ్ ఎక్స్ అఫీషియో యర్రా తిరుపతయ్య పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన ఎస్సై మోహన్ ప్రసాద్

## మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా ఎస్.పి

## పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహణ



**అనంతపురం క్రైమ్, జనవరి 10,(రిపబ్లిక్ న్యూస్ ):** జిల్లా పోలీస్ కంట్రోల్ రూంలో ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న మోహన్ ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం విధినిర్వహణలో ఉన్న ఎస్సైకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ మృతి చెందారు. ఎస్.ఐ మృతి పట్ల జిల్లా ఎస్.పి పి.జగదీష్ ఐ.పి.ఎస్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎస్.ఐ మోహన్ ప్రసాద్ 1990 బ్యాచ్ కు చెందిన వారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీస్ లాంఛనాలతో స్థానిక జెఎన్టీయు రోడ్డులోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీ.సి.ఆర్ సి.ఐ ప్రవీణ్ కుమార్ , ఎస్సై మాణిక్యం, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సూర్యకుమార్ , సుధాకర్ రెడ్డి, లక్ష్మనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

## కాంగ్రెస్ పార్టీ




**అనంతపురం ప్రతినిధి, జనవరి 10,(రిపబ్లిక్ న్యూస్):** ఎఐసిసి, ఏపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శనివారం ఉదయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై.మధు సూధన్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈరన్న హాజరయ్యారు.

**గ్రామీణ వీబీ జీ రామ్ జీ బిల్లు ను రద్దు చేయాలి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామీణ వీబీ జీ రామ్ జీ బిల్లు ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా నగరంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద నేడు ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా నిరహార దీక్ష నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి జిల్లా వ్యాప్తంగా ఉన్న కోఆర్డినేటర్లు, వివిధ విభాగాల జిల్లా, నగర అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**దేశ వ్యాప్తంగా 13 కోట్ల మంది పని కోల్పోతారు**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో పాటు నిబంధనలూ మార్చిందని. దీంతో 13 కోట్ల మంది పని కోల్పోతారని వాపోయారు. ఈ చర్యలను నిరసిస్తూ మహాత్మాగాంధీ నరేగా బచావో సంగ్రామం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 11 నుంచి దేశ వ్యాప్తంగా 700 జిల్లాల్లో 7 లక్షల మంది కాంగ్రెస్ శ్రేణులు నిరాహార దీక్ష చేయనున్నారని తెలిపారు. ఈ పోరాటం మార్చిలో నిర్వహించనున్న భారీ ర్యాలీలకు పునాది అవుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో కొత్త చట్టం కారణంగా దాదాపు 75 లక్షల మంది ఉపాధి కోల్పోతారన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పట్టంలో 13 కోట్ల మంది పని చేస్తున్నారని వీరందరినీ ఉపాధికి దూరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. కొత్తం చట్టం పాత ఉపాధి హామీ చట్టానికి పూర్తి విరుద్ధంగా ఉందని కేంద్రం నిర్ణయించిన గ్రామాల్లోనే ఈ పథకం అమలు చేస్తారని చెప్పారు. నిధుల విడుదల విషయంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారాన్ని వేయడం వల్ల పథకం సక్రమంగా అమలయ్యే అవకాశం లేదని చెప్పారు.

**హాజరైన జిల్లా, వివిధ మండలాల నాయకులు**

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్డే శీనా, ఐ.వై.సి జిల్లా ఇంచార్జ్ కిషోర్ రెడ్డి, కంబదూరు మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జీ.పి లింగా రెడ్డి, ఎస్సీ సెల్ నాగేంద్ర, హనుమంతప్ప, కుందుర్పి మండల అధ్యక్షుడు జీ. బొజ్జప్ప, బి బ్లాక్ అధ్యక్షులు గౌని తిప్పేస్వామి, కూడేరు మండల అధ్యక్షులు యోగానందా రెడ్డి, అనంతపురం నగర కాంగ్రె నాయకులు హాజీ బషీర్ అహ్మద్, మౌలాదీన్, సాదిక్, బాబా, ఆదినారాయణ, భాష తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి కి ఎమ్మెల్యే తనయుడు కి ఆహ్వానం



**గుత్తి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఆదివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు సందర్భంగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మను ఈశ్వర్ కు ఆలూరు పట్టణం శనివారం వారి స్వగృహం నందు గుమ్మనూరు ఈశ్వర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆదివారం వడ్డే ఓబన్న జయంతి తప్పక రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓసీసీఐ ఆర్గనైజర్ సెక్రెటరీ బత్తల మారుతి ప్రసాద్ వడ్డెర మండల అధ్యక్షులు పి చిరంజీవి హనుమంతు వెంకటరాముడు చంద్ర తిరుపతయ్య నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

## బ్లో అవుట్.





**జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది.

తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷–తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఒఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10–15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఒఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి–5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

## జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు -అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు



అమలాపురం,**జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవు తోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'అడ్డుకుంటామని అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవు తున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.

అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# చంద్రబాబు అపరభగీరథుడు

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అనంతపురం,**జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శు క్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు. తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు.అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు.

# గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం తప్పదు

## మరోమారు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్,**జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు.చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచుకోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.

# నటుడు విజయ్‌కు సీబీఐ సమన్లు.. ప్రచార వాహనం సీజ్





**జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
తమిళ సినీ నటుడు, రాజకీయ నేత విజయ్ చుట్టూ కరూర్ తొక్కిసలాట కేసులో ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఈ నెలఅబ్రీశ్రీ 12న ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఆయనకు సమన్లు జారీ చేసింది. గతేడాది జరిగిన ఈ దుర్ఘటనలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసింది.ఈ కేసులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్నారు. సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు, సమయపాలన వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.

గతేడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నిర్వహించిన బహిరంగ సభలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా జనం తరలిరావడం, జన నియంత్రణ ఏర్పాట్లలో వైఫల్యం కారణంగా తీవ్ర తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నిష్పక్షపాత విచారణ కోసం ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి బదిలీ చేసింది.అప్పటి నుంచి దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీఐ, నవంబర్ 25న పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఇతర ముఖ్య నేతలను విచారించింది. డిసెంబర్ 4న కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేలంను కూడా రెండు గంటల పాటు ప్రశ్నించి, సభకు ఇచ్చిన అనుమతులపై ఆరా తీసింది. ఇప్పుడు నేరుగా విజయ్‌ను విచారించడం ద్వారా సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కీలక సమాచారం రాబట్టి, బాధ్యులను గుర్తించాలని సీబీఐ భావిస్తోంది.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

## --ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది నియోజకవర్గ మూలో వివిధ గ్రామాలలో 36 మంది బాధితులకు గాను 27 లక్షల 72000 విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు అందుకుగాను పట్టణ ఎస్సీ కాలనీకి చెందిన దంపతులు అనీలు వైఫ్ ఆఫ్ లక్ష్మికి కొంత ఎమ్మెల్యే చొరవ తీసుకొని 58 వేల రూపాయలు చెక్కు రూపంగా అందజేయడం జరిగింది అందుకుగాను ఎమ్మెల్యే కి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ నాయకంటి అంబేద్కర్ మరియు కోపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేము తదితరులు పాల్గొనడం జరిగింది

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

## --ఎస్ ఐ మల్లికార్జున



**మంత్రాలయం, జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
మండల చిలకళడొన గ్రామంలో ప్రజలకు మరియు స్థానిక వాహనాదారులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎక్కువ శాతం హెల్మెట్ ధరించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.దీంతో ప్రాణాలు కూడా కోల్పోతున్నారని అలాగే కార్లు నడిపే వారు కూడా సీటు బెల్టు విధిగా పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడప కూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో,మరియు వాహనదారులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జి యజమానులకు హెచ్చరికలు

## -సి ఐ రామాంజులు



**మంత్రాలయం, జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
మంత్రాలయంలోని లాడ్జ్ యజమానులకు పలు సూచనలు చేసిన మంత్రాలయం సిఐ రామాంజులు శనివారం ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లాడ్జిలలో బస చేయడానికి వచ్చినటువంటి భక్తుల వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేయించాలి.లాడ్జ్ లో బస చేయడానికి వచ్చిన భక్తుల యొక్క పూర్తి చిరునామా వివరాలను వ్రాయవలెను.లాడ్జి నిర్వాహకులు భక్తుల నుంచి బలవంతపు వసూలు చేసినట్లు పోలీసు దృష్టికి వచ్చినట్లయితే వాటిపైన కఠిన చర్యలు తీసుకొని వారి యొక్క లాడ్జిలను సీజ్ చేయబడతాయి.లాడ్జి యొక్క యజమానులు వారి లాడ్జిలను సరైన నియమ నిబంధనలు పాటిస్తూ అనుమతులు ఇవ్వాలి తప్ప సరైన నియమ నిబంధనలు పాటించని యెడల లాడ్జి యజమానులపై క్రిమినల్ కేసులు చేయబడతాయి. లాడ్జి యొక్క ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో మరియు లాడ్జి చుట్టుపక్కల సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవలెను.జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి లాడ్జి యజమానులు రహదారిలో వాహనాలను ఆపకుండా చూడవలెను.సరైన చిరునామా వివరాలను నమోదు చేయని రాజుల పైన చిటపరమైన చర్యలు తీసుకోబడతాయి.లాడ్జి నిర్వాహకులు వారి యొక్క లాడ్జి ముందర అనుమతులు లేకుండా హొటల్స్ కానీ టీ కొట్టులు గాని పెట్టి భక్తులకు గాని ప్రజలకు గాని ఇబ్బందులకు గురి అయినట్లు చేసినట్లయితే వాటిపైన చర్యలు తీసుకోబడతాయితెలిపారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**మంత్రాలయం, జనవరి, 10,(రిపబ్లిక్ న్యూస్):**
మంత్రాలయం మండలం కల్లుదేవకుంట రైతులకు తహశీల్దార్ రమాదేవి శనివారం ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందజేశారు. శనివారం ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు.తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తోందని, సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కూటమి ప్రభుత్వం వేగవంతంగా కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కల్లు దేవకుంట రైతులు సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏపీ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలి

**పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం**

**విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి రూ.5 వేల కోట్లు**

**ప్రీ బడ్జెట్ బేటీలో ఆర్థికమంత్రిని కోరిన ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల**



న్యూఢిల్లీ,జనవరి10(ఆర్ఎన్ఎ):
రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బ్జడెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండని కోరారు. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ. 40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ. 58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ. 41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు. గతేడాది కేంద్రం అందించిన రూ. 15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఏజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తొడ్పాటు అందించాలి.

# తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన




హైదరాబాద్,జనవరి10:
తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యాచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది.ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది. పవన్ కళ్యాణ్ కి తెలంగాణ ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్రంలో ఒక సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే ఈ పోటీ వెనుక ఉన్న అసలు లక్ష్యమని పార్టీ తన ప్రకటనలో వివరించింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వడంతో తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి.2019 ఎన్నికలలో నేరుగా ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసినా, కేవలం ఒక సీటు మాత్రమే గెలిచింది. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమి స్థాపించి, 21 సీట్లకు గాను 21 సీట్లు గెలిచి వందశాతం స్ట్రైక్ రేటు సాధించింది. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందింది.

# ఘనంగా ముగిసిన ఆవకాయ అమరావతి ఉత్సవాలు

## రెండ్రోజుల పాటు ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





విజయవాడ,జనవరి10: విజయవాడలోని పున్నమి ఘాట్‌లో రెండో రోజు ఆవకాయ అమరావతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. సినిమా, సంస్కృతి, సాహిత్యాల సమ్మేళనంగా కొనసాగిన ఈ ఉత్సవాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కృష్ణానది తీరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ వాతావరణాన్ని మరింత సొగసుగా మార్చాయి. సంగీతం, నృత్య ప్రదర్శనలతో పాటు సినీ సాహిత్యంపై జరిగిన చర్చలు మంచి స్పందన పొందాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలు పున్నమి ఘాట్‌ను కళా, సాంస్కృతిక వేదికగా నిలిపాయి. ఈ కార్యక్రమాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీకళ తదితరులు హాజరై కళాకారులను అభినందించారు. కాగా, రాష్ట్ర సంస్కృతి, వంటకాలు, సృజనాత్మక రంగాలను ప్రోత్సహించేలా ఈ ఫెస్టివల్‌లో 28 ప్రత్యేక ఈవెంట్లు, 4 వర్క్‌షాప్‌లు నిర్వహించారు.. ప్రపంచంలో ఫుడ్ అంటే భారతదేశం.. భారతదేశంలో ఫుడ్ అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తుకు వచ్చే స్థాయికి మన వంటకాలకు ఖ్యాతి ఉంది అంటూ ఆంధ్ర వంటల గొప్పదనాన్ని సీఎం చంద్రబాబు.. ఈ ఉత్సవాల ఆరంభంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఉత్సవాలు, సంబరాలు లేక ప్రజల్లో నవ్వులు కూడా కరువయ్యాయని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడలో నిర్వహించిన విజయవాడ ఉత్సవ్, అమ్మవారి దసరా ఉత్సవాలను ప్రపంచస్థాయిలో నిలబెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. ఒకప్పుడు దసరా అంటే మైసూరు, కలకత్తా గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా ఉత్సవాలు నిర్వహించాం అని చెప్పారు. ఇక, తెలుగు సినీ చరిత్ర గురించి ప్రస్తావించిన సీఎం చంద్రబాబు.. భక్త ప్రహ్లాద నుంచి బాహుబలి వరకు తెలుగు చిత్రసీమ ఎన్నో ప్రయోగాలు చేసింది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు వంటి మహానటులు కృష్ణాజిల్లా నుంచే వచ్చి సినిమా రంగానికి దిక్సూచిగా నిలిచారు.. పవన్ కల్యాణ్, బాలకృష్ణ వంటి వారు తెలుగు సినిమాను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్నారు అని కొనియాడారు. కృష్ణాజిల్లా సంపద సృష్టిలో, వ్యాపార చొరవలో ఎప్పుడూ ముందే ఉంటుందని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించిన విషయం విదితమే..

# మహిళా ఐఎఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

## ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు -పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



హైదరాబాద్,జనవరి10: తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు.
శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# వడ్డేర ఓబన్న జయంతిని జయప్రదం చేయండి

## -దేరంగుల జయకుమార్



**పుంగనూరు ప్రతినిధి జనవరి 10 రిపబ్లిక్ న్యూస్**

స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారి గుండెల్లో గుబులు పుట్టించిన ధీరుడు వడ్డే ఓబన్నగారి 219 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా ప్రకటించింది. బ్రిటీష్ సామ్రాజవధుల గుండెలలో సింహ స్వప్నమై నిలిచిన రేనాటి వీరుడు మన వడ్డెర జాతి ఆరాధ్యదైవం వడ్డే ఓభన్న జయంతి జరుపుకొనుటకు స్థలం రామసముద్రం చెక్పోస్ట్ కూడలి నందు జనవరి 11 నందు ఆదివారం ఉదయం 10 గంటలకు జయంతి సందర్భంగా కేక్ కటింగ్ జరుగును. కావున పుంగనూరు నియోజకవర్గ వడ్డెర కుల బంధువులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పుంగనూరు నియోజకవర్గ వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి దేరంగుల జయ కుమార్ కోరారు.

# బీసీ కాలనీలో దేవాలయానికి స్థలం మంజూరు చేయాలి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 10 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్నటువంటి బీసీ కాలనీలో దేవస్థానం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు సంవత్సరాల తరబడి కాలనీలో దాదాపు 50 కుటుంబాలు నివసిస్తున్నామని అయితే కాలనీలో ఎలాంటి దేవస్థానం లేదన్నారు దీంతో బీసీ కాలనీలోనే ఉన్న ఆరు సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం నిర్మాణానికి కేటాయించాలని వారు కోరుతున్నారు. ఆ స్థలంపై ఎవరికి హక్కు లేదని ప్రభుత్వమే తమకు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా కాలనీ మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# బోయకొండలో పలు ఫిర్యాదులపై విచారణ





**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 10 రిపబ్లిక్ న్యూస్** శక్తి క్షత్రం బోయకొండలో పలు ఫిర్యాదులపై విచారణ జరిగింది కొండపై ప్రస్తుత ఈవో ఏకాంబరం పలు అవినీతి పనులు చేస్తున్నారంటూ రాష్ట్ర పాల ఏకిరిల చైర్మన్ నాగేశ్వరరావు నాయుడు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కు ఫిర్యాదు చేశాడు. దీంతో కాణిపాకం ఈవో పెంచల కిషోర్ విచారణ అధికారిగా బోయకొండకు వచ్చారు తొలుత ఫిర్యాదు అయిన నాగేశ్వరరావును విచారించి అనంతరం ఈవో ఏకాంబరం ను ఆయన విచారణ చేపట్టారు. అదేవిధంగా పలువురు కొండ కింద అభివృద్ధి పనులలో భాగంగా గృహాలు కోల్పోయిన వ్యక్తులు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విచారణ అధికారి కిషోర్ ను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు వచ్చాయని ఈ సందర్భంగా వారు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వీటన్నింటిని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి అందరికీ న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను దర్శించుకుని లడ్డూ పోటు ఇతర ప్రదేశాలలో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్మరిపెల్లి లో ఇందిర మహిళ శక్తి చీరలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్



**రాయికల్ పట్టణం జనవరి 10( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ గుమ్మడి సంతోష్ ఉపసర్పంచ్ శేఖర్లు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా చీరలు పంపిణీ చేస్తూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మహిళలకు చీరలు వస్తాయని మహిళలు ఎంతమంది ఉన్నారు అంతమందికి చీరలు వస్తాయని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇటిక్యాల సర్పంచును నిరటి శ్రీనివాసును శాలువా తో సన్మానించిన ముస్లిం కమ్యూనిటీ



**రాయికల్ పట్టణం జనవరి 10( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్కు శాలువాతో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా సర్పంచ్ నిరటి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం కమ్యూనిటీకి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో 13వ వార్డు సభ్యులు అబ్దుల్ మాలాన్ జాకీర్, సదర్ మొహమ్మద్ రజాక్, క్యాషియర్ రఫీ మరియు సలహాదారులు సాహెబ్ హుస్సేన్ రఫీయొద్దిన్ అక్బర్ రుక్కుమొద్దిన్ సలాం అల్ హుదా యూత్ సభ్యులు కమ్యూనిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న యువ నాయకుడు

## -కాంగ్రెస్ పార్టీ 5వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా తుడుం అశోక్

## - ఆశీర్వదించండి అండగా ఉంటా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 10( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ జోగిపేట మున్సిపల్ ఐదో వార్డులో ప్రజాసేవే నా అంతిమ లక్ష్యంగా ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాదు చెప్పడం చేయడం చాలా తేడా చెప్పున్న పనులకు చేస్తున్న పనులకు ప్రజలు నామీద నేను చేయాలనుకున్న సంకల్పం మీద నేను ఏం చేస్తాను అని వాళ్లకు ఇస్తున్న మాట వాళ్లు తీసుకునే నిర్ణయాన్ని బట్టి ప్రత్యక్ష పరోక్షంగా ఎవరైతే సరైన నాయకుడు అని ప్రజల ఆశీర్వాదం నాపై ఉంటది అని ప్రజలకు సేవ చేసే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడిగా కాదు మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి నన్ను గెలిపిస్తారని వార్డు ప్రజలందరికీ పాదాభివందనాలు

# అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సంబురాలు



**హత్నూర :10 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

దౌల్తాబాద్ లో వున్నా అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సబురాలు జరిపారు విద్యార్థిని విద్యార్థులకు కనుమర, సంక్రాంతి, బోగి గురించి వివరంగా చెప్పారు పిల్లల అట పాటలతో నాట్య వృత్యలతో హరిదాస్ గేటప్లో ఆధారగొట్టారు మరియు విద్యార్థిని విద్యార్థి తల్లిలకు కూడా ముగ్గుల పోటీ నిర్వహించారు ముగ్గుల పోటీలో గెలపొందిన వారికీ అవార్డులు మరియు శాలువాలతో సత్కరించారు విద్యార్థుల తల్లి తండ్రులు మాట్లాడుతు ప్రతి పండగకి కుల, మతలు తేడా లేకుండా ప్రతి పండగ సెలబ్రేషన్ ఈవిధంగా జరపడం విద్యార్థులకు పండుగల పైన చాలా హోవగాహనా వస్తదాని సంతోషాన్ని వ్యక్తం చేశారు ప్రిన్సిపాల్ మేడం ముందుగా సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లి తండ్రులు మరియు స్కూల్ యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ మేడం మరియు ప్రిన్సిపాల్ సార్ పాల్గొన్నారు

# సోమనాథ్ ఆలయం పై గజని మహమ్మద్ క్రూరమైన దాడిచేసి 1000 సంవత్సరాలు పూర్తి

## -రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి ఆరోపణ



**రాయికల్ పట్టణం జనవరి 10( రిపబ్లిక్ న్యూస్)**సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయం పై 1025 జనవరిలో గజనీ మహమ్మద్ అత్యంత క్రూరమైన దాడి చేసి ఈ ఏడాది 2026 నాటికి 1000 సంవత్సరాలు భారతీయ చరిత్రలో అత్యంత పవిత్రమైన ఆలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ, ఎంతోమంది అవిరళ కృషి ఫలితంగా నేడు సోమనాథ్ ఆలయ వైభవం ప్రపంచవ్యాప్తంగా వెలుగొందుతోందిఆలయ పునరుద్ధరణలో కీలక ఘట్టం 1951లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారి చేతులమీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి నేటికీ 75 ఏళు అమృతోత్సవం పూర్తవుతుంది ఇట్టి చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ఓంకార జపం చేస్తూ పంచాక్షరి నామాన్ని సామూహికంగా జపం చేశారు ఈ కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ఆలయ నిర్వాహకులు ఏనుగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి కునరపు భుమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ అల్లే నరసయ్య , తోకల శంకర్,నాయకులు బొడుగం శ్రీకాంత్ రెడ్డి,సామల సతీష్, శ్రీగద్దె సుమన్, కైరం సుదర్శన్, కట్కం కిషోర్ ,దాసరి సంతోష్, సదుల అశోక్, తిరుకోవెల సురేందర్, సందెల అభి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుద

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్థానిక ఎన్నికల్లో బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపిన

## -రాయికల్ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ మాజీ ఎంపీటీసీలు



**రాయికల్ పట్టణం జనవరి 10( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లా రాయికల్ మండల మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో రాయికల్ మండల తాజా మాజీ కుమ్మరిపల్లి, కొత్తపేట,కిష్టంపేట్,ఎంపీటీసీలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే కి మద్దతుగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని, రాయికల్ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కి మద్దతుగా ఉంటామని అన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లు నాగరాజు,మందుల శ్రీనివాస్,జాన గంగాధర్,మాజీ కో అప్షన్ సభ్యులు మోఖీద్, మండల నాయకురాలు స్పందన,సర్పంచ్ మల్లేశం,సాగర్ రావు,జగన్, అనుపురం శ్రీనివాస్,చిట్యాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు....

# యూత్ ఐకాన్ చిట్టిబాబు చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరణ.



**అందోల్ జనవరి 10 ( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు యూత్ ఐకాన్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు చేతుల మీదుగా సిరి క్యాలెండర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరి న్యూస్ రిపోర్టర్ జెల్ల బాగయ్య, అలీ అబ్బాస్, చోటు ఖాన్, అడ్డు, నజీర్, బుచ్చయ్య, తుడుం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞన్ స్కూల్ లో ఘనంగా సంక్రాతి సబురాలు



**హత్నూర : 10 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

విజ్ఞాన్ స్కూల్ లో ఘనంగా ముందుగా సంక్రాంతి సంబురాలు జరిపారు పిల్లల అట పాటలతో నాట్య వృత్యలతో ఘనంగా నిర్వహిచారు ప్రిన్సిపాల్ సార్ మాట్లాడుతు ముందుగా అందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు పిల్లలు గాలి పటాలు ఎగురావేసే టపుడు జాగ్రత్తగా ఎగురావేయాలి అన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం మరియు డ్రైవర్స్ పి మల్లేశం మరియు అ మల్లేశం చక్రం మరియు క్లినర్స్ పాల్గొన్నారు

# అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సంబురాలు



**హత్నూర :10 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

దౌల్తాబాద్ లో వున్నా అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సబురాలు జరిపారు విద్యార్థిని విద్యార్థులకు కనుమర, సంక్రాంతి, బోగి గురించి వివరంగా చెప్పారు

# అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సంబురాలు



**హత్నూర :10 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

దౌల్తాబాద్ లో వున్నా అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సబురాలు జరిపారు విద్యార్థిని విద్యార్థులకు కనుమర, సంక్రాంతి, బోగి గురించి వివరంగా చెప్పారు




# అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సంబురాలు

**హత్నూర :10 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

దౌల్తాబాద్ లో వున్నా అభిజ్ఞ హై స్కూల్ లో ముందుగా సంక్రాంతి సబురాలు జరిపారు విద్యార్థిని విద్యార్థులకు కనుమర, సంక్రాంతి, బోగి గురించి వివరంగా చెప్పారు



# నంద్యాలకు రైల్వే పిట్ లైన్ కోసం ప్రత్యేక కృషి.

## రైల్వే పిట్ లైన వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.







**నంద్యాల బ్యూరో, జనవరి 10,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాలకు రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్) కోసం ప్రత్యేక కృషి చేస్తున్నానని, ఇప్పటికే ఈ విషయం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తెచ్చానని, వీటిపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని రైల్వేశాఖ ఉన్నతాధికారులను కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆదేశించినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు.రైల్వే పిట్ లైన్ వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని, రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్ )అనేది ఒక నియమించబడిన ట్రాక్, తరచుగా పట్టాల క్రింద ఒక తనిఖీ గొయ్యి ఉంటుంది, ఇది ప్రయాణీకుల కోచ్‌లు లేదా లోకోమోటివ్‌ల యొక్క సాధారణ శుభ్రపరచడం, తనిఖీ, పరీక్ష చిన్న నిర్వహణ కోసం ఉపయోగించబడుతుంది, దీని వలన సిబ్బంది రైలు కింద వైపులా సులభంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది, కడగడం, బోగీలను తనిఖీ చేయడం, తదుపరి ప్రయాణానికి ముందు భద్రతను నిర్ధారించడం వంటి పనులు చేస్తారు. కోచింగ్ డిపోలలో మొత్తం రేక్‌లకు సమర్ధవంతంగా సేవ చేయడానికి, టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి కీలకమైనవి. నంద్యాలలో ఈ పిట్ లైన్ ఏర్పాటు వల్ల వందల మంది స్థానికులకు కూడా ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# మూడురోజుల పాటు సాంప్రదాయాల పండుగ





**మహానంది, జనవరి10, (రిపబ్లిక్ న్యూస్).** సంక్రాంతి పండుగ సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రం లో మూడురోజుల పాటు సంక్రాంతి పండుగను నిర్వహిస్తున్నట్లు ఈఓ శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పంట చేతికి వచ్చిన కాలంలో సంస్కృతి ని తెలిపేలా చేసుకునే పండుగ సంక్రాంతి అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో సాంప్రదాయాలను చాలామంది నేటితరం వారు తెలుసుకునేలా క్షేత్రంలో నిర్వహిస్తామని తెలిపారు.14 వతేది భోగి పండుగ సందర్భంగా సాయంత్రం 5 గంటలకు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు బోగిపల్ల ఉత్సవం జరపబడునని తెలిపారు. సమీప గ్రామాల తల్లిదండ్రులు చిన్నారులను తీసుకురావాలని కోరారు.15న శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.16న కనుమ సందర్భంగా దేవస్థానం గోశాలలో పశువులకు ప్రత్యేక పూజలు ,సాయంత్రం పారువేట నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, ఏ ఈఓ మధు, తదితరులు పాల్గొన్నారు.

# చర్చలకు మేము సిద్ధమే

## వైఎస్సార్ సిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి, జనవరి 10, ( రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజున కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకు ద్రోహం చేస్తూ ప్రెస్ మిట్లు పెట్టి మాట్లాడడం కాదు , నిజాయితీగా నీటిని అందించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు చంద్రబాబు కృషి చెయ్యాలంటూ మండిపడిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కూటమి నేతలు సవాల్ విసరడం బానే ఉంది కాని పాలకులగా మీ బాధ్యత లేదా అని టిడిపి ఎమ్మెల్యే లను విమర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.చర్చకు సిద్ధమా అని టీడీపీ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేసిన సవాల్ కు మేము సిద్ధమే అని సమాధానం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి.రాయలసీమ ప్రాంతవాసులకు నీరు అందించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి

# నంద్యాల జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించిన

## వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి

**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 10, ( రిపబ్లిక్ న్యూస్ )** కాటసాని రాంభూపాల్ రెడ్డి శనివారం రోజున మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు మన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, 45 రోజుల పరిధిలో పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని సమగ్రంగా, క్రమపద్ధతిగా మరియు పారదర్శకంగా పూర్తిచేయడానికి ఒక ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించబడింది. గ్రామ/ వార్డు / డివిజన్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడం ఈ కార్యక్రమపు ప్రధాన లక్ష్యం. లక్షల సంఖ్యలో పార్టీ కమిటీల నిర్మాణం జరుగుతున్న ఈ సమయంలో, మీ అందరూ ఒక నిర్దిష్ట కాలపరిమితిలో కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి, సమర్థులైన నాయకులందరికీ సముచితమైన అవకాశాలు కల్పించాలి అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) చల్లామధుసూదన్ రెడ్డి ,మాజీ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , నంద్యాల



పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ శ్రీమతి కల్పలత రెడ్డి, నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ,నియోజకవర్గ సమన్వయకర్తలు శ్రీ కాటసాని రామిరెడ్డి , శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ,గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి , జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శులు,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు రాజుజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా జేఎన్టీయూఏ క్రీడలు ప్రారంభం.

**పాణ్యం, ప్రతినిధి జనవరి,10,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** జేఎన్టీయూఏ అనంతపురం 13వ అంతర్ కళాశాల క్రీడలు ప్రారంభమయ్యాయి. శనివారం పాణ్యం మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన క్రీడలను జేఎన్టీయూఏ ఉపకులపతి డాక్టర్ హెచ్ సుదర్శరావు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో జేఎన్టీయూ అనంతపురం పరిధిలోని 40 కళాశాలలకు చెందిన 2200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, రగ్బీ, ఫుట్బాల్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, వాలీబాల్, త్రోబాల్ అంశాలలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు క్రీడలు ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ విద్యార్థులు క్రీడల్లో రాణించలేరన్న అపోహను తొలగించడాని ఈ క్రీడలను ప్రారంభించామన్నారు. ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపాలన్నదే క్రీడల ధ్యేయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ కంపెనీలో ఉద్యోగం పొందాలన్నా చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నాయన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, మానసిక ధైర్యం




పొందుతాయన్నారు. జేఎన్టీయూఏ క్రీడా మండలి కార్యదర్శి డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని క్రీడాకారులు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి వారికిచ్చే శిక్షణ తదితరాల సౌకర్యాల కోసం ఈ ఏడాది రూ. 26 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. విద్యతో పాటు క్రీడలకు కళాశాల ప్రాధాన్యమిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి రాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ చంద్రప్రసాద్, ఎండి శివరాం, డైరెక్టర్ అశోక్ కుమార్, కోఆర్డినేటర్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, కర్నూలు పోలీస్ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## క్రీడా స్ఫూర్తితో ఆడాలి : యస్ ఐ



**శ్రీ సత్యసాయి క్రీడలు,జనవరి 19,(రిపబ్లిక్ న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నల్లమోడ ఎస్సై పేర్కొన్నారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా నల్లమాడ హై స్కూల్ నందు శనివారం క్రీడా పోటీలను నిర్వహించారు. అందులో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్లో మంజు రెడ్డి, నల్లమాడ యువత నిర్వహిస్తున్న పల్లె సింధూరమ్మ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ ను టాస్ వేసి నల్లమాడ ఎస్ ఐ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యస్ ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలి క్రికెట్ క్రీడాకారులకు సూచించారు. టోర్నమెంట్ నిర్వాహకులు మంజు రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్ లో పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని 40 జట్లు పాల్గొంటున్నాయని, విన్నర్ జట్టుకు రూ.20,116, ట్రోఫీ, రన్నర్ జట్టుకు రూ 10,116 ట్రోఫీ, మూడవ బహుమతిగా క్రికెట్ కప్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ ఈ నెల 18 న నిర్వహించనున్నారు. విజేతలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుగుతుందన్నారు. టోర్నమెంట్ లో భాగంగా మొదటి రోజు ఇనగళూరు వర్సెస్ ఎనుములపల్లి జట్లు తలపడగా ఇనగళూరు జట్టు విజయం సాధించింది. సంస్కృతీ కాలేజ్ వర్సెస్ బుక్కపట్నం జట్లు తలపడగా బుక్కపట్నం జట్టు విజయం సాధించింది. గొల్లవారిపల్లి వర్సెస్ నిలువురాతి పల్లి జట్లు తలపడగా నిలువురాతిపల్లి జట్టు విజయం సాధించింది. కేశాపురం వర్సెస్ మైళ్లకుంట్ల క్రాస్ జట్లు తలపడగా మైళ్లకుంట్ల క్రాస్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# రాయికల్ పెద్ద చెరువు మధ్యలో గల బ్రిడ్జిని నిర్మిశీచండి

## -ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఇచ్చిన వినతిపత్రంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు

**రాయికల్ పట్టణం జనవరి10( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పెద్ద చెరువుకు పోయే బిడ్జి పూర్తిగా ధ్వంసం అయి చెడిపోయింది
దీనిని తక్షణమే కొత్త బ్రిడ్జి నిర్మించాలని రాయికల్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు పట్టణానికి "ప్రాణవాయువు అయినా పెద్ద చెరువు" పోవు మార్గంలో చిన్న బ్రిడ్జి రెండు వైపులా కోతకు గురై పూర్తి అద్దం అచేడిపోయింది అందుకొరకై తక్షణమే బ్రిడ్జి కొరకై



నిదుర కేటాయించాలని అలాగే పెద్ద చెరువు నుండి 6, 7, వార్డులలో వచ్చే నీరుతో రోడ్డు ధ్వంసం అయిందని వెంటనే మరమ్మతు చేయాలని అలాగే చెరువు కట్టపై సిమెంట్ రోడ్ చెర్ల కొండాపూర్ వరకు వేస్తే చెర్ల కొండాపూర్ గ్రామ ప్రజలకు రాయికల్ పట్టణ ప్రజలకు బాగుంటాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తప్పనిసరి నిధులు కేటాయిస్తూ సంబంధిత అధికారులకు ఎస్టిమేంట్ చేయమని ఆదేశాలు జారీ చేశారు
ఈ కార్యక్రమంలో రవీందర్ తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com